సత్సంతాన ప్రాప్తి కై

# పుత్ర గణపతి వ్రతం



Gudigunta
Raghava
Sharma

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరం

raghavasharma.g@gmail.com

## వ్రత విధాన వివరణ

ముందుగా..
- విఘ్నేశ్వర పూజ
- పంచలోక పాలక పూజ
- నవగ్రహ పూజ
- ఇంద్రాద్యష్టదిక్పాలక పూజ
- పుత్ర గణపతి పూజ
- కథాశ్రవణం
- పునః పూజ
- మంటప దానం
- ఆశీర్వచనం

# పుత్రగణపతి వ్రతము

8099597969 - 8247660748

గ్రంథకర్త
ప్రముఖ అంతర్జాతీయ జ్యోతిషవాస్తు,సంఖ్యాఆగమ,
ఖగోళ గణితశాస్త్ర, స్మార్త పండితులు

**బ్రహ్మశ్రీ డా॥నాయకంటి మల్లికార్జునశర్మ**

M.A (Eng), M.A (Astrology), M.Sc(Maths) PGD
(Jyothirvasthu), Ph.D



ప్రకాశకులు : ☎ 246 2565(0883)

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమహేంద్రవరము-1

కాపీరైట్ 2018 వెల : 25.00

www.GRANTHANIDHI.blogspot.in
www.mohanpublications.com

**5. వరుణ**

ఓం ఇమం మే వరుణ శ్రుధీ హవమద్యా చ

మృదయ । త్వామవస్యురాచకే ॥

వరుణం సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్ని పుత్ర పరివార సమేతం వరుణం దిక్పాలక మావాహయామి, స్థాపయామి పూజయామి.

**6. వాయు**

ఓం తవవాయువృత స్పతే త్వష్టుర్జామాతరద్భుత ।

ఆవాం స్యావృణీమహే ॥

వాయుం సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్నీ పుత్ర పరివార సమేతం వాయుం దిక్పాలకమావాహయామి, స్థాపయామి పూజయామి.

**7. కుబేర**

ఓం సోమోధేనుగ్ం సోమో అర్వన్తమాశుగ్ం సోమోవీరం కర్మణ్యం దదాతు । సాదన్యం వితథ్యగ్ం సభేయం పితుశ్రవణం యోదదాశదస్మై ॥

కుబేరం సాంగ సాయుధం సవాహనం సశక్తి పత్నీ పుత్ర పరివార సమేతం కుబేరం దిక్పాలక మావాహయామి స్థాపయామి పూజయామి.

**8. ఈశాన**

ఓం తమీశానం జగతస్తస్థుషస్పతిం ధియం జిన్వమవసే హూమహే వయం ।పూషానోయథా వేదసామసద్వృథే రక్షితా పాయురదబ్ధ స్వస్తయే ॥

ఈశాన్యం సాంగం సాయుధం సవాహనం సశక్తిపత్నీ పుత్ర పరివార సమేతం ఈశానం దిక్పాలక మావాహయామి, స్థాపయామి పూజయామి.

ఇంద్రాద్యష్టదిక్పాలక దేవతాభ్యో నమః ధ్యాయామి. ఆవాహ యామి, రత్నసింహాసనం సమర్పయామి పాద్యం సమర్పయామి అర్ఘ్యం సమర్పయామి ఆచమనీం సమర్పయామి, స్నానం సమర్పయామి శుద్ధాచమ నీయం సమర్పయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి గంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి, పుష్పాణి సమర్పయామి,



ధూపమాఘ్రాపయామి,దీపం దర్శయామి. నైవేద్యం సమర్పయామి, తాంబూలం సమర్పయామి. మంత్రపుష్పం సమర్పయామి.

ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతా ప్రసాద సిద్ధిరస్తు.

## ధుణ్ఢి స్వరూప వర్ణన స్తోత్రమ్

శ్లో॥ నవక్తుం శక్యైరాజన్ కేనాపి తత్స్వరూపకమ్ ।
నోపాధినా యుతం ధుణ్ఢిం వదామి శృణుతత్వతః॥ 1

శ్లో॥ అహంపురా సుశాన్యర్థంవ్యాసస్య శరణంగతః
మహ్యం సఙ్కథితం తేన సాక్షాతన్నారాయణేనచ ॥ 2

శ్లో॥ తదేవ త్వా వదిష్యామి స్వశిష్యం చ నిబోధమే ।
యదితం భజసి హృద్య సర్వసిద్ధి ప్రదాయకమ్ ॥ 3

శ్లో॥ దేహదేహిమయం సర్వం గకారాక్షర వాచకమ్
సంయోగాయోగరూపం యద్ బ్రహ్మణకారవాచకమ్ ॥ 4

శ్లో॥ తయోః స్వామీ గణేశశ్చ పశ్య వేదే మహామతే ।
చిత్తే నివాస కత్వాద్వేచిన్తామణిః సకధ్యతే ॥ 5

శ్లో॥ చిత్తరూప స్వయం బుద్ధిర్భ్రాన్తి రూపా మహీపతే ।
సిద్ధిస్తత్రత యోర్యోగే ప్రలభ్యేత్ తయోః పతిః॥ 6

ద్విజ ఉవాచ ॥

శ్లో॥ శృణు రాజన్ గణేశస్య స్వరూపం యోగదం పరమ్ ।
భుక్తిముక్తి ప్రదం పూర్ణం ధారితం చేన్నరేణవై ॥ 7

## ధుణ్ఢిరాజ భుజంగ ప్రయాత స్తోత్రమ్

శ్లో॥ ఉమాఙ్గోద్భవం దన్తివక్త్రం గణేశం
భజేకఙ్కణైః శోభితం ధూమ్రకేతుమ్।
గలేహారముక్తావలీ శోభితం
తం నమో జ్ఞానరూపం గణేశం నమస్తే॥ 1

శ్లో॥ గణేశైకదన్తం శుభం సర్వకార్యే
స్మరన్ మన్ముఖం జ్ఞానదం సర్వసిద్ధిమ్ ।
మనశ్చిన్తితం కార్యసిద్ధిర్భవేత్తం
నమో బుద్ధికల్పం గణేశం నమస్తే ॥ 2

శ్లో॥ కుఠారం ధరన్తం కృతం విఘ్నరాజం
చతుర్భిర్ముఖైరేకదన్తైకవర్ణమ్ ।
ఇదం దేవరూపం గణం సిద్ధినాథం
నమో భాలచన్ద్రం గణేశం నమస్తే ॥ 3

శ్లో॥ శిరఃసిన్దురం కుఙ్కుమం దేహవర్ణం
శుభైభాదికం ప్రీయతే విఘ్నరాజమ్ ।
మహాసఙ్కటచ్ఛేదనే ధూమ్రకేతుం
నమో గౌరిపుత్రం గణేశం నమస్తే ॥ 4

శ్లో॥ తథాపాతకం ఛేదితుం విష్ణునామం
తథా ధ్యాయతాం శంకరం పాపనాశమ్ ।
యథాపూజితం షణ్ముఖం శోకనాశం
నమో విఘ్ననాశం గణేశం నమస్తే ॥ 5

శ్లో॥ సదా సర్వదా ధ్యాయతామేకదన్తం
సదా పూజితం సిన్దురారక్తపుష్పైః ।
సదా చర్చితం చన్దనైః కుఙ్కుమాక్తం
నమో జ్ఞానరూపం గణేశం నమస్తే ॥ 6

శ్లో॥ నమో గౌరిదేహ మలోత్పన్న తుభ్యం
నమో జ్ఞానరూపం నమః సిద్ధిపం తమ్ ।
నమో ధ్యాయతామర్చితాం బుద్ధిదం తం
నమో గౌర్యపత్యం గణేశం నమస్తే ॥ 7



శ్లో॥ భుజఙ్గప్రయాతం పఠేద్ యస్తు
భక్త్యా ప్రభాతే నరస్తన్మయైకాగ్రచిత్తః ।
క్షయం యాన్తి విఘ్నాదిశః శోభయన్తం
నమో జ్ఞానరూపం గణేశం నమస్తే ॥ 8

॥ ఇతి శ్రీధుణ్ఢిరాజభుజఙ్గప్రయాత స్తోత్రం సమ్పూర్ణమ్ ॥

## పుత్రగణపతి పూజా

### ప్రతిమాశోధనమ్

పుత్రగణపతి ప్రతిమను పంచామృతములతో శోధనము చేయవలెను. ప్రతిమాశోధనవల్ల ప్రతిమను (విగ్రహము నిర్మించుటలోగల ఆయా దోషములు పోవును.)

మం. ఓం ఆప్యాయస్వసమేతుతే విశ్వతస్సోమ వృష్ణి
యం భవావాజస్య సంగధే (పాలు)

మం. దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వ స్యవాజినః
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషితారిషత్ ॥ (పెరుగు)

మం. శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్యరశ్మిభిః॥ (నెయ్యి)

మం. మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః
మాధ్వీర్నస్సంత్వోషధీ మధునక్తముతోషపి
మధుమత్పార్థివగ్ం రజః । మధుద్యౌరస్తునః పితా
మధుమాన్నోవీ వనస్పతిర్మధుమాగ్ం అస్తుసూర్యః
మాధ్వీర్గావో భవంతునః॥ (తేనె)

మం. స్వాదుః పవస్య దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ
సుహవేతునామ్నే స్వాదుర్మిత్రాయ వరుణాయ
వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః॥ (చక్కెర)

మం. ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జేదధాతన
మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరసస్తస్య
భాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా
అరంజ్గమామవోయస్యక్షమాయ జిన్వథ
ఆపోజనయధాచనః ॥ (నీటితో)

## ప్రాణ ప్రతిష్ఠాపనము

మంత్రము-అసునీతే పునరస్మాను చక్షుః పునః ప్రాణమిహనోదేహి భోగమ్, జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంతమనుమతే మృడయానస్స్వస్తి, అమృతం వై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే.

శ్లో॥ స్వామిన్ సర్వజగనాథ యావత్పూజావసానకం
తావత్త్వం ప్రీతిభావేన (బింబేస్మిన్) సన్నిధిం కురు.

ఆవాహితోభవ, స్థాపితోభవ, సుప్రసన్నోభవ, వరదోభవ, అవకుంఠితో భవ, స్థిరాసనం కురు, ప్రసీద ప్రసీద ప్రసీద.

(అక్షతలు పుష్పములు తీసికొని ప్రతిమ శిరస్సున నుంచి చేతిని ప్రతిమపై ఉంచవలెను.)

శ్లో॥ భవసంచిత పాపౌఘవిధ్వంసన విచక్షణమ్,
విఘ్నాన్ధకార భాస్వన్తం విఘ్న రాజమహం భజే.

ఏకదన్తం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజమ్ పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధి వినాయకమ్, ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభమ్, భక్తాభీష్టప్రదం తస్మాద్ధ్యాయేత్తం విఘ్ననాయకమ్. ధ్యాయేత్ గజాననం దేవం తప్తకాంచన సన్నిభమ్, చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితమ్.

శ్రీ పుత్ర గణపతి ధ్యాయామి.

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వన్ద్య సురరాజార్చితేశ్వర
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భసముద్భవ.
శ్రీ పుత్రగణపతి స్వామినేనమః ఆవాహయామి.



శ్లో॥ మౌక్తికైః పుష్పరాగైశ్చ నానారత్నైర్విరాజితం
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ పుత్రగణపతి స్వామినేనమః ఆసనం సమర్పయామి

శ్లో॥ గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన
గృహాణార్ఘ్యం మయాదత్తం గన్ధపుష్పాక్షతైర్యుతమ్
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః అర్ఘ్యం సమర్పయామి.

శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన.
శ్రీ పుత్రగణపతి స్వామినేనమః పాద్యం సమర్పయామి.

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత ।
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో ॥
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః ఆచమనీయం సమర్పయామి.

శ్లో॥ దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః మధుపర్కం సమర్పయామి॥

శ్లో॥ స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక ।
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత ॥
శ్రీపుత్రగణపతి స్వామినే నమః పంచామృతస్నానం సమర్పయామి.

1. పాలు-అప్యాయస్వ సమేతు తే విశ్వత స్సోమవృష్ణి యం, భవా వాజస్య సంగధే । శ్రీ పుత్రగణపతి స్వామినేనమః క్షీరేణ స్నపయామి.

2. పెరుగు-దధిక్రావ్ణోఅకార్షం జిష్ణో రశ్వస్యవాజినః సురభినో ముఖాకరత్ప్రణ ఆయోగ్ంషితారిషత్ శ్రీ పుత్రగణపతి స్వామినేనమః దధ్నా స్నపయామి.

3. నెయ్యి- శుక్రమసి జ్యోతిరసి తేజసి దేవోవన్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరశ్మిభిః శ్రీ పుత్రగణపతి స్వామినేనమః ఆజ్యేనస్నప యామి.

4. తేనె-మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సింధవః మాధ్వీర్నస్సన్త్వో షధీః శ్రీపుత్రగణపతి స్వామినే నమః మధునాస్నపయామి.

లేక, పంచదార-స్వాదుః పవస్వ దిశ్యాయజిన్వనే స్వాదురింద్రాయ సుహవేతు నామ్నే స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అథాభ్యః శ్రీ పుత్రగణపతి స్వామినేనమః శర్కరయా స్నపయామి.

శ్లో॥ నారికేళ జలైర్భవ్యైః రసై రమ్మాది శోభితైః

స్నిగ్ధైశ్చ మధురైః స్వామిన్ రసస్నామిదంతవ ॥

మం. ఓం యాః ఫలినీర్యా ఆఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః

బృహస్పతి ప్రసూతాస్తనో ముంచంత్వగ్ం హసః॥

శ్రీ పుత్రగణపతియే నమః ఫలోదక స్నానం సమర్పయామి

(కొబ్బరినీళ్ళు, పండ్ల రసం)

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య ఆహృతైరమలైర్జలైః ।

స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోస్తుతే ॥

మంత్రము - ఆపోహి ష్ఠామయోభువః తాన ఊర్జేదథా తన, మహే రణాయ చక్షసే, యో వశ్శివతమో రసః, తస్య భాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా అరంగమామవః 'యస్య క్షయాయ జిన్వథ' ఆపోజనయథా చనః. శ్రీపుత్రగణపతి స్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మఙ్గళం

శుభప్రద గృహాణ త్వం లమ్బోదర హరాత్మజ

మంత్రము-అభివస్త్రాసు వసన్యాన్యర్షాభిధేనోస్సుధుషాః పూయమానాః అభిచంద్రాభర్తవేనో హిరణ్యేభ్యశ్వాన్ రథినో దేవసోమ

శ్రీపుత్రగణపతి స్వామినే నమః వస్త్రం సమర్పయామి.

శ్లో॥ రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనం చోత్తరీయకం

గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక.

మంత్రము-యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్, ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు



తేజః శ్రీ పుత్రగణపతి స్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

శ్లో॥ చన్దానాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం,

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

మంత్రము - గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం ఈశ్వరీ గ్ం సర్వభూతానాం తామిహోపహ్వయ శ్రియమ్.

శ్రీపుత్రగణపతి స్వామినే నమః గంధం సమర్పయామి.

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్శాలీయాం స్తణ్డులాన్ శుభాన్

గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతేజ

మంత్ర-ఆయనే తేపరాయణేదూర్వారోహన్తు పుష్పిణీః ప్రదాశ్చ పుణ్డరీ కాణి సముద్రస్య గృహా ఇమే. శ్రీ పుత్రగణపతి స్వామినే నమః అక్షతాం సమర్పయామి.

శ్లో॥ సుగన్ధాని చ పుష్పాణి జాతీకున్ద ముఖాని చ ।

ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥

శ్రీ పుత్రగణపతి స్వామినే నమః పుష్పాణి సమర్పయామి.

అథాంగపూజా :

| | | |
|---|---|---|
| గణేశాయ నమః | పాదౌ పూజయామి | (పాదములు) |
| ఏకదంతాయ నమః | గుల్ఫౌ పూజయామి | (మడిమలు) |
| శూర్పకర్ణాయ నమః | జానునీ పూజయామి | (మోకాళ్లు) |
| విఘ్నరాజాయ నమః | జంఘే పూజయామి | (పిక్కలు) |
| ఆఖువాహనాయ నమః | ఊరూ పూజయామి | (తొడలు) |
| హేరమ్బాయ నమః | కటిం పూజయామి | (పిరుదు) |
| లంబోదరాయ నమః | ఉదరం పూజయామి | (బొజ్జ) |
| గణనాథాయ నమః | నాభిం పూజయామి | (నాభి) |
| గణేశాయ నమః | హృదయం పూజయామి | (హృదయం) |
| స్థూలకంఠాయ నమః | కంఠం పూజయామి | (కంఠం) |
| స్కన్దాగ్రజాయ నమః | స్కంధౌ పూజయామి | (మూపులు) |
| పాశహస్తాయ నమః | హస్తౌ పూజయామి | (చేతులు) |

| | | |
|---|---|---|
| గజవక్త్రాయ నమః | వక్త్రం పూజయామి | (ముఖము) |
| విఘ్నహర్త్రే నమః | నేత్రే పూజయామి | (కన్నులు) |
| శూర్పకర్ణాయ నమః | కర్ణౌ పూజయామి | (చెవులు) |
| ఫాలచంద్రాయ నమః | లలాటం పూజయామి | (నొసలు) |
| సర్వేశ్వరాయ నమః | శిరః పూజయామి | (తల) |

విఘ్నరాజాయ నమః సర్వాణి అంగానిపూజయామి (అన్ని అంగములు)

## శ్రీ వినాయకాష్టోత్తర శతనామావళిః

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః 10
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబజఠరాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః 20
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరూపాయనమః
ఓం ప్రమధాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః 30
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం వాక్పతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం ఆశ్రితవత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః 40
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణపురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరరక్షిప్తవారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః



ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకరప్రభాయ నమః 50
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వకర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వసిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమారగురవే నమః 60
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసురభంజనాయనమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థవనప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః 70
ఓం బ్రహ్మవిద్యాదిదానభువేనమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్యకారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నరసేవితాయనమః
ఓం గంగాసుతాయ నమః
ఓం గణాధీశాయ నమః 80
ఓం గంభీరనినదాయనమః
ఓం వటవే నమః
ఓం అభీష్టవరదాయి నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అపాకృతపరాక్రమాయనమః
ఓం సత్యధర్మిణే నమః 90
ఓం సఖ్యై నమః
ఓం సరసాంబునిధయేనమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీమేఖలాయనమః
ఓం సమస్తదేవతామూర్తయేనమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విశ్వదృశే నమః 100
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కళ్యాణగురవేనమః
ఓం ఉన్మత్తవేషాయనమః
ఓం అపరాజితాయనమః
ఓం సమస్తజగదాధారాయనమః
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓం ఆక్రాంతచిదచిత్ప్రభవేనమః
ఓం విఘ్నేశ్వరాయనమః108
ఓం వరసిద్ధివినాయకస్వామినేనమః

**(21 సార్లు) పుత్రగణపతిని గరికతో పూజించవలెను.**

ఓం శ్రీ సుముఖాయ నమః
ఓం శ్రీ గణాధిపాయ నమః
ఓం శ్రీ ఉమాపుత్రాయ నమః
ఓం శ్రీ గజాననాయ నమః
ఓం శ్రీ హరసూనవే నమః
ఓం శ్రీ లంబోదరాయ నమః
ఓం శ్రీ గుహాగ్రజాయ నమః
ఓం శ్రీ గజకర్ణాయ నమః
ఓం శ్రీ ఏకదంతాయ నమః
ఓం శ్రీ వికటాయ నమః
ఓం శ్రీ భిన్నదంతాయ నమః
ఓం శ్రీ వటవే నమః
ఓం శ్రీ సర్వేశ్వరాయ నమః
ఓం శ్రీ ఫాలచంద్రాయ నమః
ఓం శ్రీ హేరంభాయ నమః
ఓం శ్రీ శూర్పకర్ణాయ నమః
ఓం శ్రీ సురాగ్రజాయ నమః
ఓం శ్రీ ఇభవక్త్రాయ నమః
ఓం శ్రీ వినాయకాయ నమః
ఓం శ్రీ సురసేవితాయ నమః
ఓం శ్రీ కపిలాయ నమః
ఓం శ్రీ గణేశ్వరాయ నమః

శ్రీ మహాగణపతి అష్టోత్తర శతనామావళి పూజయామి

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగన్ధం సుమనోహరం ।
ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదో భవ.

మంత్రము–ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వతం యోస్మాన్ ధూర్వతి తం ధూర్వయం వయం ధూర్వామః

శ్రీపుత్రగణపతి స్వామినే నమః ధూపమాఘ్రాపయామి.

శ్లో॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాద్యోతితం మయా
గృహాణ మఙ్గళం దీపమీశపుత్ర నమోస్తుతే.

మంత్ర–ఉద్దీప్యస్వజాత వేదోపఘ్నం నిరృతిం మమ,పశూగ్శ్చ మహ్యా మావహ జీవనంచ దిశో దశ, మానోహిగ్ం సీజ్జాతవేదో గామశ్వం పురుషం జగత్, అభిభ్రదఘ్న ఆగహి శ్రియా మాపరిపాలయ.

శ్రీపుత్రగణపతి స్వామినే నమః దీపమాఘ్రాపయామి.



నైవేద్యం :

శ్లో॥ సుగంధాన్ సుకృతాంశ్చైవమోదకాన్ ఘృతపాచితాన్
నైవేద్యం గృహ్యతాం దేవచణముద్గైః ప్రకల్పితాన్.

శ్లో॥ భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చోష్యం పానీయమే వచ
ఇదం గృహాణ నైవేద్యం మయా దత్త వినాయక.
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః మహానైవేద్యం సమర్పయామి.

మంత్రం : దేవ సవితః ప్రసువ సత్యంత్వర్తేన పరిషించామి అమృత మస్తు అమృతోపస్తరణమసి స్వాహా, ఓం ప్రాణాయా స్వాహా, అపానాయ స్వాహా, వ్యానాయ స్వాహా, ఉదానాయ స్వాహా, సమానాయ స్వాహా, బ్రహ్మణే స్వాహా.

శ్లో॥ పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ పుత్రగణపతి స్వామినేనమః తాంబూలం సమర్పయామి.

శ్లో॥ సదానందద విఘ్నేశ పుష్కలాని ధనాని చ
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః సువర్ణపుష్పం సమర్పయామి.

శ్లో॥ ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశకైస్తథా
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ.

శ్రీ పుత్రగణపతి స్వామినే నమః నీరాజనం సమర్పయామి. నీరాజనాన్త రం ఆచమనీయం సమర్పయామి.

మంత్రం–హిరణ్యపాత్రం మధో పూర్ణందధాతి మధవ్యోసానీతి, ఏకధా బ్రహ్మణ ఉపహరతి ఏకదైవయజమాన ఆయుస్తేజోధధాతి.

**దూర్వాయుగ్మపూజ**

ఓం గణాధిపాయ నమః – దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం ఉమాపుత్రాయ నమః – దూర్వాయుగ్మం సమర్పయామి.

ఓం ఆఖువాహనాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం వినాయకాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం ఈశపుత్రాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం సర్వసిద్ధిప్రదాయకాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం ఏకదంతాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం ఇభవక్త్రాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం మూషకవాహనాయ నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.
ఓం కుమారగురవే నమః - దూర్వాయుగ్మం సమర్పయామి.

శ్లో॥ గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన
వినాయకేశతనయ సర్వసిద్ధిప్రదాయక
ఏకదన్తైకవదన తథా మూషకవాహన
కుమారగురవే తుభ్యమర్పయామి సుమాంజలిమ్
శ్రీ పుత్రగణపతి స్వామినేనమః మంత్రపుష్పం సమర్పయామి.

శ్లో॥ అర్ఘ్యం గృహాణ హేరమ్బ సర్వభద్రప్రదాయక
గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన ॥
శ్రీ పుత్రగణపతి స్వామినే నమః పునరర్ఘ్యం సమర్పయామి.
(చేతిలో నీరు పోసుకొని పళ్ళెము నందు విడువవలెను.)

శ్లో॥ నమస్తుభ్యం గణేశాన నమస్తే విఘ్ననాశన
ఈప్సితం మే వరం దేహి పరత్ర చపరాం గతిమ్.

శ్లో॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ
నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా
అని గణపతి ప్రార్థన చేయవలయును.
ప్రసీద దేవదేవేశ ప్రసీద గణనాయక
ప్రదక్షిణం కరోమీశపుత్ర విఘ్నేశ సర్వదా
ప్రదక్షిణం కరోమి త్వా మమ త్వం సన్నిధౌ భవ
యాని కానిచ పాపాని జన్మాన్తరకృతానిచ
తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే



పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసమ్భవ
త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష వినాయక.

**రాజోపచారములు :**

ఛత్రం ధారయామి. చామరం బీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, దర్పణం దర్శయామి, ఆందోళికానారోహయామి, అశ్వానారోహయామి గజానారోహయామి, రథానారోహయామి, శ్రీపుత్రగణపతి స్వామినేనమః సమస్త రాజోపచార, భక్త్యుపచార శక్త్యుపచార మంత్రోపచార పూజాం సమర్పయామి.

యస్యస్మృత్యాచనామోక్త్యా తపః పూజాక్రియాదిషు, న్యూనం, సంపూర్ణతాంయాతి సద్యోవందే గణాధిపం మంత్రహీనం క్రియాహీనం, భక్తిహీనం వినాయక, యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే. అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ, భగవాన్ సర్వాత్మక, శ్రీ పుత్రగణపతి దేవతా సుప్రీత సుప్రసన్నవదరో భవతు.

అపరాధ క్షమార్పణ అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మమా దాసోయమితి మాం మత్వాక్షమస్వ పరమేశ్వర. ఆవాహనం నజానామి నజానామి విసర్జనం పూజా విధిం నజానామి క్షమస్వ పరమేశ్వర సర్వాపరాధాన్ క్షమస్వ. శ్రీ పుత్రగణపతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి.

పూజచేసిన పువ్వులు అక్షతలు శిరస్సున ధరించవలయును. శ్రీ పుత్రగణపతి స్వామి ప్రసాదేన సర్వకార్యేషు సర్వదా దిగ్విజయమస్తు

# శ్రీ పుత్రగణపతి వ్రత కథ

## ప్రథమోధ్యాయ ప్రారంభః

సంతానాన్ని ప్రసాదించే వ్రతాన్ని పుత్రగణపతి వ్రతం అంటారు. ఇక్కడ పుత్రగణపతి వ్రతం అనగా పుత్రుడు, పుత్రికలకు భేదం ఉండదు. స్త్రీ పురుషులు ఇరువురు సమానం. కృత్యసార సముచ్చయం అనే గ్రంథం ప్రకారం కాశీలో వెలసిన డుంఢి (డుంఠి) గణపతి అర్చన ఉన్నది. లోకంలో క్రమేణ నామాంతరము చెంది పుత్రగణపతిగా మారి పుత్రగణపతి వ్రతంగా ప్రసిద్ధి పొందినది ఈ డుంఢిగణపతి అనుగ్రహమువల్ల సంతానము కలుగుతుంది. ఈ వ్రతమును ఫాల్గుణ మాసంలో శశిర ఋతువులో శుక్లపక్ష చవితి రోజున ఈ వ్రతమును ఆచరిస్తారు. పుత్రుడు అయిన పుత్రిక అయిన మంచి సంతానం కోసం ఈ పుత్రగణపతి వ్రతం చేస్తారు. ప్రతిమాసంలో చవితి తిధికి గణపతి యాజమాన్యం వహిస్తున్నాడు. ప్రతి నెలలో కూడా గణపతి అర్చనచేస్తారు. శుక్లపక్ష చవితి యందు చైత్రమాసంలో శుక్లపక్ష చవితి రోజున గణపతి వాసుదేవనామంతో, వైశాఖమాసంలో సంకర్ష; జ్యేష్ఠ మాసములో ప్రద్యుమ్నన్న ఆషాఢమాసంలో అనిరుద్ధ నామాలతో అర్చన పొందుతారు. శ్రావణమాసములో క్రగధ గణపతిని అర్చించుతారు. అలాగే ఫాల్గుణ మాసములో శుక్ల చవితి రోజున పుత్రసంతానము కోరి ఈ పుత్ర గణపతి వ్రతం చేస్తారు. అత్యంత ప్రాచీన కాలంలో బ్రహ్మవైవర్త పురాణంలో పుత్రగణపతి వ్రతం వుంది. గణపతి కూడ వివిధ అవతారాలు కలవు. 216 గణపతి అవతారాలు కలవు అని గణేష్ఖండంలో వుంది. వేద వ్యాసుల వారు శివపురాణంలో ఒక్కొక్క కల్పములో గణపతి ఒక్కొక్క విధానములో ఆవిర్భవించారు. ఈ వ్రతము మొదటగా పార్వతీ దేవి ఆచరించారు. పార్వతీ దేవి ఈ వ్రతమును నియమనిష్టలతో చేసింది. ఈ వ్రతము అయిన తరువాత అందరికి భోజనం పెట్టింది చివరలో పార్వతీ దేవి గృహమునకు ఒక సన్యాసివచ్చి బిక్షాందేవి అన్నారు. ఆమె బయటకు వచ్చి చూసింది కాని ఆ సన్యాసి లేదు (మాయమైనాడు) మళ్ళి లోపలకు అనగా గృహములోకి వచ్చింది. అక్కడ కైలాసంలో శివుడుతో పడుకునే పరుపుమీద పిల్లవాడు కనబడినాడు పార్వతీదేవి ఆశ్చర్యపోయింది. కైలాసంలో ఒక అంతఃపురంలో



పరుపుమీద పార్వతీ పరమేశ్వరులు పడుకునే పరుపు మీద ఒక బాలుడు కనబడినాడు. అప్పుడుపార్వతీ దేవి అనుమానం వచ్చింది బయట సన్యాసి మాయమైనాడు. ఇక్కడ బాలుడు ఉన్నాడు అని ఆశ్చర్యపోయింది. ఒకప్పుడు పరుపుమీద రుద్రవీర్యం పడింది. ఈ రుద్రవీర్యంలోంచి ఒక మహాపురుషుడు జన్మించినాడు. అందముగా తెల్లగా ఉన్నాడు, వచ్చిన సన్యాసి మాయమైనాడు ఈ పరుపుమీద ఈ బాలుడు ఎలా వచ్చాడు అని కళ్ళుమూసుకొని చూసింది అప్పుడు తెలిసింది ఆమెకు ఆ సన్యాసి గోలోక కృష్ణుడేనని తెలిసికొంది. పార్వతీదేవి పుత్రులు కావాలని వ్రతం చేసి అందరికి వాయనములు ఇచ్చి భోజనతాంబూలతో సత్కరించింది కాబట్టి గోలోక కృష్ణుడు సంతోషించి ఆ రుద్రవీర్యంలోకి ప్రవేశించి బాలుడుగా అవతరించినాడు తనకు తానుగా దానిలోకి ప్రవేశించాడు పుత్రుడుగా అవత రించాడు. ఆ పుత్రుడే గణపతి అని బ్రహ్మవైవర్త పురాణములలో గణపతి చరిత్ర దీనిని గోలోక ఖండము అని అంటారు. పార్వతీదేవి చేసిన వ్రతమువల్ల ఒకానొకప్పుడు ఒకానొక కల్పములో ఫాల్గుణమాసంలో శుక్లచవితి రోజున జన్మించినాడు. పార్వతీ అమ్మవారువ్రతం చేసి కృష్ణుని గణపతి అనే పేరుతో పుత్రుడుని పొందింది. భూలోకంలో వుండే మానవులందరు సంతానము కోసం ఎంతో బాధలు పడుతుంటారు, అందుకోసం పార్వతీ దేవి భూలోకంలో ఎవరైతే పుత్రగణపతి వ్రతము ఆచరిస్తారోవారికి సంతానము కలుగుతుంది అని పార్వతీ దేవి చెప్పింది. గణపతిని భక్తి శ్రద్ధలతో పూజచేయడంవల్ల మంచి సంతానం కలుగుతుంది అని చెప్పింది. గణపతిని షోడశోపచారము లతో పూజించవలెను. గరిక, తామరపువ్వులతోను,గన్నేరు పువ్వులతో పూజిస్తే తొందరగా సంతానము కల్గుతుంది. ఈ వ్రతము చేసిన తరువాత చిన్న పిల్లలకు నైవేద్యం వస్త్రములు ఇవ్వవలెను. పిల్లలను పిలిచి 8 సంవత్సరముల వయస్సు లోపలగల వారికి వస్త్రములు, భోజనములు, ఏవైన వస్తువులు, పుస్తకాలు, పెన్నులు లాంటివి ఇచ్చి సంతృప్తి పరచవలెను. ఈ వ్రతము సంతానములేని వాళ్లు చేస్తే సంతానము కలుగుతుంది. సంతానము ఉన్నవారు చేస్తే సంతాన అభివృద్ధి కలుగుతుంది. సంతానము లేని వయోవృద్ధులు చేస్తే చివరిదశలో కడతేర్చేవారు కొడుకు కూతుర్లుగా వారి చివరి చరమాంకము వరకు ఆదరిస్తారు. ఈ వ్రతమును మాఘశుద్ధ చవితి రోజున కూడా

చేయవచ్చు అని ధర్మసింధులో పేర్కొన్నారు. ఆది శంకరాచార్య విరచిత ఉదాకారవోద్దం గణపతి సూక్తములు కలవు.

ఈ వ్రతము అయిన తరువాత ఐదుగురు, తొమ్మిది మంది మరియు 11 మంది స్త్రీలకు వాయనములు ఇవ్వవలెను. పేరంటాలకు పిలిచి శనగల వాయనములు ఇవ్వవలెను. అందరికి భోజన తాంబూలాలతో సత్కరించ వలెను. పునః పూజ తరువాత ఆ మండపమును బ్రాహ్మణులకు దానము ఇవ్వవలెను. బ్రాహ్మణులకు దక్షిణ తాంబూలములను ఇచ్చి, ఆశీర్వచనము పొందవలెను మరియు చిన్న పిల్లలకు 8 సం॥ల వయస్సు లోపలవారికి గాని 8 సం॥రముల వయస్సు ఉన్నవారికి వస్త్రములు,పుస్తకములు, పెన్నులు, ఇవ్వవలెన. భోజనములు పెట్టవలెను.

ఇతి ప్రథమాధ్యాయః స్సమాప్తః

## ద్వితీయోధ్యాయ ప్రారంభః

ఈ పుత్రగణపతి వ్రతము ఆచరించేటప్పుడు బ్రహ్మచర్యం పాటించాలి. వ్రతము రోజున తలంటు స్నానముచేసి ఒకపీటమీద (లేక) గోపురంలాంటి పీఠమీద ఒక తువ్వాల (సైనుబట్ట) తెల్లది వేసి బియ్యంపోసి మహాగణపతి పటము (లేక) డుంఢిగణపతి పటము పెట్టవలెను. ఆ పీటమీద ఆ తరువాత పంచలోకపాలకులు, ఆదిత్యాది నవగ్రహములు ఇంద్రాది అష్టదిక్పాలకులను ప్రతిష్ఠించి పూజ చేయవలెను. అలాగే వెండి లేక రాగి లేక ఇత్తడి కలశములో పరిశుభ్రమైన (లేక) గంగాజలము (లేక) నదీజలమును పోసి దానిలో ఒక పోకవక్క అక్షతలు కొద్దిగా ఒక రాగి నాణెము ఎండు ఖర్జూరపండు వేసి ఒక కొబ్బరికాయ అనగా పీచుతోగాని (లేక) పీచు లేకుండా ఉండు కొబ్బరికాయ తమపాలకులతో గాని మామిడి ఆకులతోగాని కొబ్బరికాయను కలశము మీద ఉంచవలెను. ఆ కొబ్బరికాయ మీద ఒక జాకీటు ముక్కను త్రికోణ ఆకారములో ఉంచవలెను. మరియు ఆ కలశము ముందు హారిద్ర గణపతిని ప్రతిష్టించవలెను. అలాగే మట్టితోగాని వెండితోగాని రాగితోగాని (లేక) బంగా రంతో గాని గణపతి విగ్రహమునకు అభిషేకం చేయవలెను. పంచామృత ముతో చెరుకురసంతోను గణపతి అధర్వశీర్షోపనిషత్‌తో మరియు గణపతి సూక్తంతో అభిషేకం చేయవలెను. ఈ గణపతిని మండపము మీద



గరిక మీద ప్రతిష్ఠించవలెను. గరిక మీద ఆవుపేడవేసి గాని కొద్దిగా ఆవుపేడ అలికి గరికవేసి గణపతి విగ్రహము పెట్టవలెను. ఒకతమలపాకు తీసుకొని గరికపెట్టి కొద్దిగా ఆవుపేడవేసి విగ్రహము పెట్టవలెను. ఆవుపాలు ఆవు పెరుగుతేనె, ఆవునెయ్యి పంచదార (చక్కెర)తో మరియు పండ్లరసాలతో గంగాజలంతో అభిషేకం చేయవలెను. ఆ తరువాత గంధనీళ్ళతో పసుపు కుంకుమ నీళ్ళతో అభిషేకం చేయవలెను మరియు కొబ్బరినీళ్లతో కూడా చేయ వలెను. శ్రీమహాగణపతిని పత్రితో అంగపూజ, అష్టోత్తరశత నామపూజలు చేయవలెను. డుంఢి గణపతికి మోదక అటుకులు, బెల్లం, చెరుకు గడలు, ఆవుపాలతో పాయసం, బొబ్బట్లు (లేక) భక్ష్యాలు, నువ్వులు బెల్లంతో కలిపిన ఉండలు, అపోపములు, కుడుములు వివిధ రకాల పండ్ల నైవేద్యములు నివేదించవలెను.

ఈ వ్రతమును ఆచరించే ముందురోజు అనగా శుక్ల తదియ రోజున ఆ రోజు రాత్రి దర్భలమీద పడుకొనవలెను. క్రిందపడుకోలేనివారు రెండు దర్భలువేసికొని మంచము మీద పడుకొనవలెను. శుద్ధ బ్రహ్మచర్యం పాటించ వలెను. ఈ వ్రతము సంతానము కలగటానికే కాకుండ సంతాన అభివృద్ధికి సంతానం చెడు మార్గాలతో ఉంటే అవన్నీ పోవటానికి కూడా ఈ వ్రతము చేయవలెను.

భాద్రపద మాసంలో శుక్ల చవితి రోజున సిద్ధివినాయక వ్రతం చేయలేని వారు ఈ ఫాల్గుణ మాస శుక్ల చవితి రోజున చేయవచ్చు. ఈ వ్రతములో వివిధ గణపతులను పూజించవచ్చు. శ్రీవిద్యానవతంత్రంలో పదిహేనుగణపతి స్వరూపాలలో గణపతివర్ణించడం జరిగింది. ముద్గర పురాణంలో 32 గణపతులను 34 గణపతి స్తోత్రములు అష్టవిధ వినాయకలను పూజించ వలెను. ఇక్కడ హేమాద్రి పండితుల వారు ఈ రోజు అగ్నిపూజ చేయాలి అంటారు. మహారాష్ట్ర ప్రాంతాలలో అష్టవిధ వినాయకులను పూజిస్తారు. మోర్గామ్ ప్రాంతాలలో మయూరేశ్వర, మృడేశ్వర్ మోర్గామ్ అని వివిధ గణపతుల పేర్లు కలవు. పద్మపురాణంలో కూడా 16 రకాలుగా గణపతులు కలవు. శివపురాణంలో 32 గణపతులు కలవు. ఈ వ్రతమును ఉపవాస దీక్షతో చేయవలెను. మండపము మీద అష్టకోణములలో ముగ్గులు వేసి

కూడ ఈ వ్రతము చేయవచ్చు. దుంఢిగణపతికి అభిషేకం చేస్తున్న సమయంలో ఓం గం పుత్రగణాధి పతయే నమః అని మనస్సులో ఉచ్చరించుకోవలెను.

ఈ వ్రతమును భాద్రపదమాస, శ్రావణ, కార్తీక వైశాఖ మాఘ మాసాలలో శుక్లచవితి రోజులలో కూడ చేయవచ్చు.

మరియు మరోవిధంగా కూడ వ్రతము చేయవచ్చు ఈ పీటమీద ఉత్తర దిగ్భాగంలో మండపము 5 రంగులతో అష్టకోణములు ఏర్పరచి సైనుబట్ట (లేక) జాకెట్‌గుడ్డవేసి బియ్యంపోసి పైన చెప్పిన విధంగా కలశస్థాపన,నవ గ్రహములు మొదలగు దేవతలను ఏర్పరచి వ్రతము చేయవలెను. ఈ వ్రతము నాలుగు నెలలు గాని 6నెలలుగాని, 8 నెలలుగాని 12 నెలలుగాని (లేక) 16 నెలలుగాని వరసగా చవితి రోజున చేయవచ్చు.

దుంఢి గణపతిని విదానాన్ని అన్వయించుకొని పుత్రగణపతి వ్రతము చేస్తాము గణపతి శ్లోకములో పుత్రార్ధేవలే పుత్రార్ అని చెప్పబడినది కాబట్టి దుండి గణపతిని అన్వయించుకొని పుత్రగణపతి వ్రతము చేయటం వల్ల సంతానము లేనివారికి సంతానం కలుగును, వంశాభివృద్ధి జరుగును. సంతానం ఉన్నవారు కూడ ఈ వ్రతము చేయవచ్చు ఈ వ్రతము వల్ల సంతానాభివృద్ధి, విద్య, ఆరోగ్యము, ఆయుస్సు మొదలగునవి అన్ని విషయములు అనుకూలముగా ఉండును.

ఈ వ్రతమును ఫాల్గుణమాస శుక్ల చవితి రోజున చేయవలెను. మరియు ధర్మసింధు గ్రంథము ప్రకారము మాఘమాసములో శుక్ల చవితి రోజున చేయవలెను. 21 రకాల గణపతులు కలవు. అని గణపతి పురాణం చెబుతోంది. ఈ పుత్ర గణపతి వ్రతములో గణపతి విగ్రహమునకు చెరుకురసం, పండ్లరసం, పంచామృతములతో గణపత్యథర్వశీర్షోపనిషత్‌తో అభిషేకము చేయవలెను. గరిక, మారేడుదళములు కపిత్థ ఫలములు, జామకాయలు తెల్లని పువ్వులు, బెల్లం, చెరుకుగడలు, అరటిపండ్లు (లేక) ఆ కాలము అనగా ఆ మాసములో దొరికే పండ్లు నైవేద్యము పెట్టవలెను. అష్టద్రవ్యములు నైవేద్యము పెట్టవలెను. ఏకవింశతి పత్రాలతో పూజచేయవలెను. 21 ఆకులతో పూజించవలెను. ఈ పుత్రగణపతవ్రతములో తులసీ దళమును వేయకూడదు. ఈ వ్రతము అంతా అయిపోయిన తరువాత చిన్నపిల్లలకు 21 మోదకములు 21 లడ్డూలు, వస్త్రాలు ఇవ్వవలెను.



సంతానము లేనివారికి సంతానము ఉన్నవారు సంతాన అభివృద్ధికి చేయు వ్రతము పుత్రగణపతి వ్రతం ఈ వ్రతాన్ని నరులకోసం వేదవ్యాసుల వారు అందించారు పుత్రులు పుత్రికలు విద్యావంతులు కావాలని వారి శ్రేయస్సు కోసం ఆచరించే వ్రతము పుత్రగణపతి వ్రతం. ఆ గణపతిని గరికతో షోడశనామములతో పూజించవలెను. సంతాన అభివృద్ధి కోసం అయితే ఈ పుత్రగణపతి వ్రతం 3 సంవత్సరములు చేయవలెను. ఈ ఫాల్గుణ మాస శుక్ల చవితి రోజున ధుంఢి గణపతిని ప్రార్ధించిన కార్యసిద్ధి కల్గును అని కోరికలు నెరవేరును. ఈ పూజకు ఆవుపేడతో గణపతిని చేసి తెల్లజిల్లేడు ఆకు మీద ఆవుపేడతో చేసిన గణపతిని పూజించాలి. 16 రకాల పూవులతో పూజించాలి. గన్నేరు పూలతో పూజించాలి, ఓం ధుంఢి గణపతియే నమః తులసి ఆకు పనికిరాదు. ఆవుపాలతో వండిన పాయసంను నైవేద్యము పెట్టవలెను. ఈ హేరంబగణపతి ఉపాసన చేస్తే మంచిది.

ఈవిధంగానే దుంఢిగణపతి పూజచేస్తే సంతాన సౌభాగ్యములు కలుగుతాయి. మంచి సంతానం కలుగుతుంది. ఈ పుత్రగణపతి వ్రతం కథ విన్నా తీర్థ ప్రసాదములు తీసుకున్న వారికి ఆ దుంఢి గణపతి అనుగ్రహము కల్గును. సంతానం కొరకు దుంఢిగణపతి వ్రతమును ఆచరించిన మంచి సంతానము కల్గును.

ఇతి ద్వితీయోధ్యాయ స్సమాప్తః

## తృతీయోధ్యాయ ప్రారంభః

స్వయంభూమనువు కాలములో పద్మకల్పములో 60 సంవత్సరముల పాటు భయంకరమైన కరువు భూమండలము మీద రావడం జరిగింది. ఈ భయంకరమైన కరువు విషయంలో బ్రహ్మదేవుడు చింతించాడు. ప్రజలు పశుపక్ష్యాదులు సమస్త జీవకోటి కరువుతో తల్లడిల్లి పోతున్నారు. ధర్మము నశించడంవల్ల, ధర్మము సక్రమంగా లేకపోవడంవల్ల ఇలాంటి ఘోర విపత్తులు

జరుగుచున్నవి అని బ్రహ్మదేవుడు భావించినాడు. మరియు ధర్మాని నిలబెట్టే రాజు ఈ భూమిమీద లేకపోవడం వల్ల ఈ భూమండలంలో కరువు వచ్చింది అని కరువు రావడానికి కారణం దేవతలకు సరియైన ఆహారము లేక పోవడం వల్ల అనగా దేవతలకు యజ్ఞయాగాది క్రతువుల ద్వార ఆహారము అందలేక పోవడం వల్ల అనగా దేవతలకు యజ్ఞయాగాది క్రతువుల ద్వార ఆహారము అందలేక పోవడంవల్ల రాజ్యంలో కరువు కాటకములు సంభవించాయని ధర్మాన్ని నిలబెట్టటానికి ప్రజలను కన్నబిడ్డలను చూడటాన్ని వారి యోగ క్షేమములు విచారించడానికి లోక శ్రేయస్సు కొరకై ఒక ప్రభువు కావాలని లోకంలో అధర్మాన్ని వెళ్లగొట్టి ధర్మాన్ని కాపాడే ఒక రాజు కావాలని బ్రహ్మ దేవుడు ఆలోచన చేసినారు.

దేవతలకు మానవులు చేసే యజ్ఞముల వల్ల ఆహారములు లభించును. భాగవతములో శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి పర్వతము ఎత్తేటప్పుడు నందుడు చెపుతాడు. యజ్ఞమువవలన ఇంద్రుడి కడుపునిండుతుంది. అది వారికి ఆహారము మనము ఆహారము ఇవ్వడం వల్ల వారు ఆనందిస్తారు. దేవతలకు బలం రావాలంటే యజ్ఞములు చేయవలెను. మనము యజ్ఞములు చేసేటప్పుడు యజ్ఞంలో మంత్రపూర్వకంగా ఆజ్యము (నెయ్యి) సుగంధ ద్రవ్యాలు (చెరువు హవ్యం) వెయ్యడంవల్ల దేవతలకు ఆహార రూపాంలో వెళ్లడం వల్ల దేవతలు బలంగా ఉండటం జరుగును. అప్పుడు దేవతలు లోకాన్ని అనుగ్రహిస్తారు లోక శ్రేయస్సు చేకూరాలంటే దేవతలకుకూడా బలంగా ఉండాలి. దేవతలు బలంగా ఉండాలంటే యజ్ఞములు చేయాలి. యజ్ఞము చేస్తే ఇంద్రుడు మరియు ముక్కోటి దేవతలు సంతోషిస్తారు. యజ్ఞముల వలన వర్షము వస్తుంది. భూమి మీద జలం ఏర్పడును. నదులు, చెరువులు జలపాతములు నిండును. భూగర్భములు నిండును పంటలు పండును. గడ్డి ఏర్పడును. గడ్డి వలన ఆవులకు మేలు జరుగును ఆవుపాడి కల్గును. ఆవుపాలు కల్గును ఆ పాలవలన పెరుగు, నెయ్యి వెన్నలభించును. బాగా పంటలు పండి రాజ్యమంతా సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉండును. వర్షముల వలన ఎద్దులకు మంచి ఆహారము దొరకును. మనకు వచ్చిన ఆవు పాలను, ఆవునెయ్యిని మళ్ళీ కొంతభాగాన్ని దేవతలకు ఇస్తాము అభిషేక



యజ్ఞముల వలన అనగా మానవులకు దేవతలు ఇవ్వడం దేవతలు మానవు లకు ఇవ్వడం జరుగును. అనగా ఇచ్చి పుచ్చుకొనే బంధం అని అర్ధము. దీని వలన భూమండలమంతా హాయిగా ఉంటారు. ఇంత ప్రశాంతంగా భూమండ లం ఉండాలంటే ధర్మాన్ని కాపాడే ధర్మవేత్త అయిన రాజుగారు వుండాలని బ్రహ్మదేవుడు భావించి బ్రహ్మదేవుడు స్వయంగా ఒక రాజుగారి దగ్గరికి వెళ్లాడు. ఆ రాజుగారు స్వయంభూ మనువంశంలో జన్మించిన రిపుంజయుడు అను రాజు వీరు గొప్ప ప్రభువు ధర్మవేత్త కూడ బ్రహ్మ అంతటివాడు స్వయంగా వెళ్లి అడిగినారు. రిపుంజయుడు రాజుగారికి ఆ పేరు ఎలా వచ్చింది అంటే ఇక్కడ రిపుం అంటే శత్రువు అని అర్ధం. అనగా శత్రువులను జయించువాడు (రిపుం+జయుడు) అని అర్ధము రిపుంజయుడు తన శరీరంలోనున్న అరిషడ్ వర్గాలని జయించినవాడు. అంటే ఇవి అంతర్ శత్రువులు అలాగే బాహ్య శత్రువులను జయించినవాడు కాబట్టి వీరికి రిపుంజయుడు అని పేరు వచ్చింది. ధర్మాన్ని నాల్గు పాదాల మీద నడిపించగల శక్తి కలవాడు. ఈ రాజు వీరు అతి పరాక్రమవంతుడు శత్రువులను క్షణాలలో జయించువాడు అంతటి వీరుడులేడు వీరు శౌర్యవంతుడు. లోపలున్న శత్రువులను జయిం చినవాడు అవి రిపులను జయించినవాడు కాబట్టి రిపుంజయుడు అని అర్ధము వీరు కామక్రోధ లోభ మోహ మదమత్సార్యాలను జయించినవాడు.

అలాంటి రాజు దగ్గరకి బ్రహ్మదేవుడు వెళ్లాడు నాయనా రాజు నీకు తెలుసు ఈ భూమండలమంతా 60 ఏళ్లనుండి కరువులో కాటకాలతో ఉంది. నీవు ధర్మాన్ని తెలిసినవాడివి అన్ని విధాల యోగ్యమైన మహారాజువి అని ఎంతో అభిమానం అన్నారు. మీ పేరు లోకంలో వ్యాపించింది నీవు గొప్ప వాడివి ఎంతో కీర్తిగడించావు, నీవు ధర్మాత్ముడివి ఆరుభయంకర శత్రువులను జయిం చావు నీవు శౌర్యవంతుడు గొప్ప ఖ్యాతి గడించావు, నీలాంటివాడు రాజుగా లేకపోవడంవల్ల దేశానికి నష్టము అని గ్రహించి నీవు స్వయంభూ మనువంశం వాడివి ప్రజల ధర్మాన్ని పాదుకొలిపి తద్వారా లోక శ్రేయస్సు చేకూరుస్తావు నీవు ఈ భూమండలాన్ని నీవు పరిపాలించాలి. సప్త సముద్రాలచే పరివేష్టింప బడిన భూమండలమును నీవు పరిపాలించవలెను అని

బ్రహ్మదేవుడు అడిగెను. సప్తదీప వసుంధరావలయము నీచేతిలో పెడుతున్నాను. నీ రాజదండముచే ఏడు సముద్రాములలో వుండే వారిని దారిలో పెట్టి ధర్మాన్ని నాల్గుపాదాలలో నడిపించు నీకు భుజసామర్థ్యం వుంది. నీకు ఒక అనుమానం వస్తుంది. ఈ భూమండలాన్ని నేను ఒక్కణ్నే నడిపించగలనా అని ఆలోచన చేయవద్దు అని బ్రహ్మదేవుడు అన్నారు.

నాలో వున్న కొంతశక్తిని నేను నీకు ఇస్తాను. నాకు కూడా కొంత శక్తి వుండాలి కాబట్టి నీకు కొంత శక్తిని ఇస్తాను నాలో మహిమ కొంత ఇస్తాను నా మహిమ నీకు ఇస్తే అనగా నా బ్రహ్మశక్తి నీలో నింపుతాను నా బ్రహ్మ శక్తి వలన నీవు గాలిలో ఎగర గలుగుతావు. ఆకాశంలో ఎగరగలుగుతావు. నీళ్లలో ఈదగలుగుతావు. ఈ భూమండలములో ఎక్కడికైన నీవు వెళ్లగలుగు తావు. పాతాళలోకములోకి వెళ్లగలవు. అగ్నిలోకి ప్రవేశించగలవు. పంచ భూతములలోకి వెళ్ళగలవు. నా మహిమలు నీకు ఇస్తాను. నా మహిమలు నీదగ్గర ఉండటంవల్ల దేవతలు కూడా నీతో స్నేహం చేస్తారు. నేను ఇంద్రాది దేవతలకు నీకు స్నేహితులు అవుతారు వారికి చెపుతాను. భూలోకానికి రాజు రిపుంజయుడును నియమించాను. అని చెపుతాను కాబట్టి వారికి చెపుతాను వారిని నీతో స్నేహంగా ఉండమని చెపుతాను వారు నా మాట వింటారు. నీతో స్నేహముగా ఉంటారు. వారికి చెపుతాను నీవు అడిగితే సహాయం చేయండి. అని చెపుతాను నీకు దేవతలు అందరు స్నేహంగా ఉంటారు. నాలో శక్తిని కూడా ధారపోస్తాను దేనతలు మానవులతో స్నేహం చేయరు కాని నేను దేవతలను ఆజ్ఞాపిస్తాను నీతో స్నేహంగా ఉండ మని చెపుతాను.

నీవు దేవతలతో స్నేహం చేయడంవల్ల అనగా స్వర్గంలో దేవతలతో చేయడంవల్ల నీ పేరు దివోదాస్‌గా మారుతుంది. ఇక్కడ దివో అనగా ఆకాశము, స్వర్గము అను అర్థాలు వస్తాయి. స్వర్గముతో స్నేహమువల్ల దివో దాసు అనేపేరు వస్తుంది.

కశ్యప ప్రజాపతి కద్రువ, వినతి వారు ఉన్నారు కదా! కద్రువుకు జన్మించిన సంతానం ఆదిశేషుడు, వాసుకి, కర్కోటకుడు, తక్షకుడు, ఐరావతుడు, ధృతరాష్ట్రుడు, పింగళుడు, పింజరుడు, కర్తరుడు,



బ్రహ్మాండకుడు, జటాబారుడు, విభాండకుడు, విభావరుడు వృద్ధశ్రవుడు మొదలగు వెయ్యిమంది సంతానం కలదు. అందులో ఆదిశేషుడు శ్రీమహా విష్ణువుకు పాన్పుగా వెళ్లాడు. వాసుకి తపస్సుచేసి శివుడికి ఆభరణముగా వెళ్లాడు. వాసుకి సంతానమును పాతాళలోకంలో ఉంచాడు. వాసుకి సంతాన ములో ఒక కూతురు ఉన్నది ఆమెపేరు అనంగ మోహిని అత్యద్భుత సౌందర్య రాశి అనంగుడు అనగా మన్మధుడు. మన్మధుడుని ఆకర్షించే అందము రతి దేవి కంటే సౌందర్యరాశి ఈమె. ఈ అనంగ మోహిని ఇచ్చి నీకు వివాహము చేస్తాను దానివల్ల వాసుకి అల్లుడు అవుతావు పాతాళ రాజుకి అల్లుడు. బ్రహ్మ గారికి శిష్యుడు దేవతలకు మిత్రుడివి శత్రువులకు భయంకరుడివి ధర్మ సంస్థాపనకు చేయూతవి అవుతావు యజ్ఞములు చేసి భూలోకానికి వర్షాలు కురిపించు భూమిని పరిపాలించవయ్యా అని అడిగెను. బ్రహ్మదేవుడు అయితే అందుకు దివోదాస్ నాకు కొన్ని వరాలు కావలి అని బ్రహ్మదేవుడిని అడిగినాడు అందుకు బ్రహ్మదేవుడు నీకు ఏమివరాలు కావాలో కోరుకో అని అడుగగానే నాకు చాలావరాలు కావాలి. ముక్కోటి దేవతల యొక్క శక్తి సగం నాకు ధారపోయాలి. అని వరాన్ని అడిగాడు. దివోదాస్ రాజు దానికి బ్రహ్మ అంగీకరించి ముక్కోటి దేవతల శక్తిని ధారపోసాడు. దానితో దివోదాస్ మహాబలవంతుడు మహాతేజస్సు గలవాడు అయినాడు. చాలా గొప్ప రాజు అయినాడు బ్రహ్మదేవుడుతో ఇలా అన్నాడు దివోదాస్ మీ ఆజ్ఞ మేరకు భూమిని పరిపాలించమన్నారు. భూమి మీద నా పరిపాలనంత నాదే ఉండాలి. ఇంకెవరి పరిపాలన ఉండకూడదు అని చెప్పసాగాడు.

బ్రహ్మదేవ నేను రాజుగా భూమండలాన్ని పరిపాలిస్తాను. కాని నాకు రాజధాని కాశీక్షేత్రము కావాలి అంతకపూర్వం మనువంశస్థులు అంతా అయోధ్య హస్తినాపురం రాజధాని చేసుకొన్నారు కాని నాకు రాజధాని కాశి నగరము కావాలి కాని ఈ భూమండలాన్ని పరిపాలిస్తాను ప్రజలందరు నా ఆజ్ఞను పాటిస్తారు. కాని భూమి మీద లేకుండా ఉండి కూడా భూమి మీద వచ్చేవాళ్ళ వలన నాకు ఇబ్బంది కలుగుతుంది. ఎవరంటే పాములది పాతాళ లోకం వాళ్లుకూడ భూమి మీదకు వస్తున్నారు. దేవతలది స్వర్గం వాళ్లు వెళ్లి పోవాలి. విఘ్నేశ్వరుడు, ఆదిత్యులు, నాగదేవతలు, చంద్రుడు, ఊర్ధ్వలోకము

వాళ్లు సమస్త జాతివారు అందరూ వెళ్ళిపోవాలని మానవజాతి మినహా సమస్త దేవతలు వెళ్ళిపోవాలి విష్ణువు శివుడు, అమ్మవారు సకల దేవతలు ఈభూమండలం మీద ఉండకూడదు. ఈ భూమండలం మీద మీరు అందరు ఉంటే నా పెత్తనం ఎలా సాగుతుంది దేవతల పెత్తనం ముందు నా పరిపాలన సాగదు కదా అని బ్రహ్మదేవుడుతో దివోదాస్ అన్నాడు.

రాజ్యంలో ఒకరి పరిపాలన సాగాలి కాని ఇంతమంది పరిపాలన చేస్తే నా మీద ప్రజలకు గౌరవం వుండదు నేను ఒక నియమ నిబంధలు పెడితే దేవతలు వారి వరాలు ఇస్తారు ప్రజల యొక్క క్రమశిక్షణ దెబ్బతింటుంది అని బ్రహ్మదేవుడితో రిపుంజయ మహరాజ్ (దివోదాస్) అన్నారు.

ఇతి తృతీయోధ్యాయ స్సమాప్తః

## చతుర్థోధ్యాయ ప్రారంభః

దివోదాస్ మహారాజు గొప్ప శివభక్తుడు ఈ భూమి మీద శివుడి మీద భక్తి వల్ల అందరూ దేవతలు ఈ భూమండలం మీద ఉన్నారు. అందరూ వెళ్ళిపోవాలి ఈ భూమండలం మీద పాములది పాతాళలోకం దేవతలది స్వర్గలోకం వాళ్ళందరు భూమిమీద ఉన్నారు ఇంకా దిక్పాలకులు ప్రమధ గణాలు, ఋషులు అన్ని లోకములలో వుండే వారు అనగా అతల సుతల మహాతల తలాతల రసాతల పాతాళలోకముల వారందురు. మరియు మిగతా లోకములోవారు కూడా ఈ భూలోకములోకి వస్తున్నారు. ఇక్కడ సిద్ధులు, సాధ్యులు కింపురుషులు, కిన్నెర, సురపన్నగ, అసుర, గంధర్వాదులు మొదలగువారు మరియు పార్వతీ గణపతి సాక్షాత్ విశ్వేశ్వరుడు కూడా మాలోకంలో ఉండకూడదు అని బ్రహ్మదేవుడుతో దివోదాస్ రాజుగారు విన్నవించారు పరిపాలకులు ఇంతమంది వుండకూడదు కాబట్టి నేను ఇలాంటి ఆంక్షలు పెట్టినాను అని చెప్పాడు.

దివోదాస్ అందుకు అంగీకరించిన బ్రహ్మదేవుడు ఆ రాజుగారిని పట్టాభిషేకం చేయించి బ్రహ్మదేవుడు బ్రహ్మలోకమునకు వెళ్ళిపోయాడు. దివోదాస్ రాజు అయిన తరువాత మానవులు తప్ప ఎవరు వుండకూడదు అని రాజ్యంలో చాటించాడు అందరూ దేవతలు కాశీవిశ్వేశ్వరుడు, పార్వతీ



మిగతా దేవతలు కూడా వెళ్లిపోయారు. ఇంద్ర అష్టదిక్పాలకు గణపతి, వీరభద్రుడు, జయవిజయులు, దుర్గాదేవి, హేరంబుడు, భైరవుడు శివశక్తులు విష్ణువు, కుమారస్వామి మొదలగు దేవతలందరు వెళ్లిపోయారు. కాని దేవతలందరు శివుడి దగ్గరకి వచ్చి అడిగారు శివుడు ఆజ్ఞలేనిదే చీమ అయినా కుట్టదు కదా ! అని అడిగారు ఓ దేవతలార నేను మందపర్వతమునకు వరాన్ని ఇచ్చాను. నేను ఎక్కడ లేకుండా ఆ మందరపర్వతము మీదనే వుంటాను అని వరాన్ని ఇచ్చాను కాబట్టి నేను వరాన్ని నిలబెట్టుకోవాలి కాబట్టి అందువల్లనే నేనే ఈ కరువును సృష్టించాను. అందువల్లనే ఈ దివోదాస్ రాజుగా నియమించాను ఎవరో ఒకళ్లు మనల పంపించాలి కాబట్టి ఈ రాజును నియమించాను. అందరిని పంపించే బుద్ధిని దివోదాస్‌కు కలిగించాను. సారసతీశ్వరుడు, రత్నజాతీయుడు, శైవేశ్వరుడు, లోలర్కుడు, త్రిపురేశ్వరుడు, సప్తసాగరేశ్వరుడు, భృంగీశ్వరుడు, లోలార్కుడు, ప్రహ్లదేశ్వరుడు, దుంఢిగణపతి, విశాలాక్షి, కేశవుడు మొదలగు దేవతలు కూడా వెళ్ళిపోయారు.

పరమేశ్వరుడు నాల్గు ద్వీపములను దాటి అనగా జంబూద్వీపం, లక్ష ద్వీపం, శాల్మిలిదీపం, కుశద్వీపం, దాటి వెళ్లితే మందరపర్వతము ఆ పర్వత మీదకు పార్వతీ పరమేశ్వరులు వెళ్ళినారు. వారితో అందరూ దేవతలు వెళ్ళినారు రిపంజయ మహారాజు (దివోదాస్) కాలంలో వర్షాలు సకాలంలో పడేవి, భూకంపాలులేవు, ఈతిబాధలు లేవు. గ్రహదోషములు లేవు. సర్పాల భయాలు లేవు ప్రజలు సుఖ సంతోషములతో ఉన్నారు. ఏ భయము లేకుండా బ్రహ్మాండంగా ప్రజలు సుఖ సంతోషములతో ఏకష్టాలు లేకుండా సుఖ జీవితాన్ని గడిపారు.కాని దేవతలకు భూమండలానికి రావాలని కాశీ, శ్రీశైలం వంటి క్షేత్రాలలో ఉండట్లేదు అని బెంగకలిగింది. దేవతలకు భూమండలము మీదకు రావాలని కోరిక కలిగినది. దివోదాస్ రాజు ఉన్నంతవరకు మనము భూమండలములోకి వెళ్ళలేము. రాజుగారు ప్రజల కోరికలన్నీ తీర్చి వాళ్లను సంతృప్తి పరచుతున్నాడు. రాజ్య ప్రజలందరు దేవతలను మరచిపోయే స్థితి ఏర్పడినది అని భావించిన దేవతలు ఒక రోజున బృహస్పతి దగ్గరకు వచ్చారు. ఇంద్రాదిదేవతలు మమ్ములను కాశీకి పంపండి. అని బృహస్పతితో అన్నారు.

దివోదాస్ రాజుగారి పరిపాలన సాగినంత కాలం మనము కాశీకి వెళ్ళలేము. అన్ని సుఖములు కాశీలో కలవు కాబట్టి దివోదాస్ రాజుగారి పరిపాలనలో ఆటంకము సృష్టించాలి అని భావించాడు. బృహస్పతి దేవతలు అందరూ అన్నారు. కాశీ క్షేత్ర నివాసాస్య కాలభైరవ దర్శనమ్ కాశీ క్షేత్రము చూడకుండా కాలభైరవ దర్శనము లేకుండా వుండలేము, శ్రీశైలం శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే అనగా శ్రీశైలములో శివుడ్ని చూడకుండా వుండలేను అని బృహస్పతితో అన్నారు. అందుకు బృహస్పతి ఒక ఆలోచన చేసినారు. వర్షాలు కురవకూడదు దానివల్ల పంటలు పండవు కరువు వస్తుంది. అన్నమునకు ప్రజలు అలమటించి పోవాలి అప్పుడు పరిష్కారము అవుతుంది ప్రాణులు అల్లాడి పోతారు అని బృహస్పతి దేవతలకు చెప్పారు. ఇంద్రాది అష్టదిక్పాలకు లకు, నవగ్రహములు వాళ్ల శక్తులను విరమించుకున్నారు. అప్పటి నుండి రాజ్యంలో కరువు కాట కాలు ప్రారంభము అయినాయి. ప్రజలు అందరూ వచ్చి రాజుదగ్గర మొర పెట్టుకున్నారు. ఈ విషయములు తెలిసికొనిన దివోదాసు మహారాజు దేవతల ప్రభావమును చూపించకుండా వాళ్ళ శక్తులు ఉపసంహరించుకున్నాడు. దేవతలు వాళ్ళ శక్తులు ఉపసంహరించుకున్నంత మాత్రానా నేను రాజ్యపాలన చేయలేననుకుంటున్నారా? నేను చేస్తాను రాజ్యపాలన నేను రాజ్యాన్ని పరిపాలిస్తా నన్ను దేవతలు వంచన చేసారు నేనే అన్ని రూపాలను ధరిస్తాను నేనే అన్ని నవగ్రహముల రూపములు ఇంద్ర అష్టదిక్పాల రూపాలు, ధరిస్తాను. అందరు దేవతల రూపాలను ధరిస్తాను. ధరించి రాజ్య పాలన చేస్తాను, దేవతలకు సలహా ఇచ్చిన వారు బృహస్పతి, అని భావించి నేను సకల దేవత రూపాలను ధరిస్తాను మీరు ఏమి భయపడవద్దు అని ప్రజలతో చెప్పాడు రాజు. నేను నా యోగశక్తి ద్వారా అన్నిరూపాలను ధరించి వర్షాలు కురిపిస్తాను. అగ్నిని పుట్టిస్తాను, వాయుదేవుడను అవుతాను అన్ని రూపాలు నావే. ఈ దివోదాస్‌కు అన్ని యోగశక్తులు కలవు అందులో బ్రహ్మదేవుడు అనుగ్రహము మరియు ఈశ్వరుడి అనుగ్రహము వుంది. మనము ఏమిచేయ లేమని దేవతలు అనుకున్నారు. అయితే పరమేశ్వరుని కూడా భూమండలం లోకి వెళ్ళాలని అనిపించింది. ఆ మందర పర్వతము విడిచి కాశీ క్షేత్రము మీద కాంక్ష కలిగింది, అప్పుడు పరమేశ్వరుడు శివుడు కాశీని విడువడు ఆయనకు



ఇష్టమైన క్షేత్రము కాశి అందువల్లనే కాశీని అభయుక్త హట్టభూమి స్థలము అని అంటారు.

పరమేశ్వరుడు చతుషష్టి యోగినీదేవతలు పిలిపించాడు. వారితో నాకు కాశీకి వెళ్ళాలని వుంది నేను వెళ్లానంటే దివోదాస్ రాజుగా వుండకూడదు. భూమండలములో అధర్మము రావాలి, ప్రజలు విసుగు చెందాలి. కాశీలో ప్రజలలో అధర్మము వస్తే దివోదాస్ వెళ్ళిపోతాడు అప్పుడు నేను కాశీ క్షేత్రము నకు వస్తాను, నాతో సకల దేవతలు కూడా వస్తారు, మీరు వెళ్ళండి. ఈ చతుషష్టి యోగిని (64) దేవతలు వివిధ వేషాలలో కాశీకి వెళ్లారు కాని వీళ్లు అధర్మస్థాపన చేయలేక సుఖంగా వారు కాశీలో స్థిరపడినారు. వీళ్ళ వల్లకాదు అని భావించిన పరమేశ్వరుడు సూర్యుడుని పిలిపించినాడు. ఓ సూర్యదేవా వెంటనే నీవు కాశీకి వెళ్ళాలి నీవు దివోదాస్‌ను అధర్మపరుడని చేయి అని చెప్పాడు. సూర్యుడుకాశీకి వెళ్ళాడు కాని వారుచేసిన ప్రయత్న ములు విఫలము అయ్యాయి. కాని నేను తిరిగి వెళ్ళలేను, పరమేశ్వరుడు చెప్పినపని చేయలేకపోయాను అని కాశీలోనే ఉన్నాడు. ఆయన 12 రూపాలు ధరించి కాశీలోనే స్థిరపడినాడు. అవి ద్వాదశమూర్తులు ఆ తరువాత బ్రహ్మ దేవుడిని పంపినవాడు. వారి ప్రయత్నము విఫలమైనది, ఆ తరువాత ప్రమధ గణములను పంపినాడు పరమేశ్వరుడు. శంఖుకర్ణుడు, గంటాకర్ణుడు, మహా కర్ణుడు, మహాకాళుడు, పింగళుడు, సోమనంది, నందీశ్వరుడు, మొదలగు వారిని పరమేశ్వరుడు పంపినాడు. వారు దివోదాస్ రాజుకు ఉద్వాసన చెప్పలేక పోయారు. అధర్మాన్ని వ్యాపింప చేయలేకపోయారు, ఇలాగే చాలా మంది దేవతలు వెళ్లి విఫలమైనారు, ఆ రాజ్యంలో అధర్మాన్ని స్థాపించలేక పోయారు. దివోదాస్‌రాజు గొప్ప జ్ఞాని, ప్రజలను కన్నబిడ్డలవలె పరిపాలిం చాడు, గొప్ప ధర్మాత్ముడు, గొప్ప శివ భక్తుడు మహాజ్ఞాని. అలాంటి మహారాజును ఉద్వాసన చేయడం అంటే చాల కష్టసాధ్య విషయం. ఇక్కడ ధర్మము చాల గొప్పది కాని దేవతలను రానీవడం వారికి శాపంగా మారింది భూమి నాది అనుకోవడం రాజుగారి పొరపాటు ఎవరు శాశ్వతం కాదు కాబట్టి విపరీతమైన ప్రాంత అభిమానం సర్వనాశనానికి దారితీస్తుంది. ఈ భూమి మీద ఎవరు శాశ్వతం కాదు, ఈ భూమి ఎవరిది కాదు ఎవరి

సమయం వస్తే వారు పరలోకాలకు వెళ్లిపోతారు దీనివల్ల అనగా ప్రాంతీయ అభిమానంవల్ల దివోదాస్ రాజ్యమంత కన్నీళ్లు కడగండ్లుగా మారింది.

ఇతి చతుర్థోధ్యాయ స్సమాప్తః

## పంచమోధ్యాయ ప్రారంభః

ప్రాంత అభిమాన సర్వనాశనానికి దారితీస్తుంది.దీనివల్ల దివోదాస్‌కు ఇబ్బంది కలిగింది. చివరకు అందరు దేవతలు వెళ్ళి విఫలము కావడంవల్ల చివరకు శ్రీ మహాగణపతి కాశీకి వెళ్ళారు. శ్రీమహాగణపతి ఒక జ్యోతిష్య పండిత రూపంలో అందంగా విబూధి నామాలను ధరించి శకునాలను సృష్టించేవాడు శకునాలకు తానే ఫలితము చెప్పేవాడు. అపశకునాలు సృష్టించేవాడు దాని నుండి విముక్తి చెందించేవాడు. ఈయన కాలంలో రక రకాలుగా అపశకునములు కలిగేవి, హఠాత్తుగా ఆకాశంలో ఉల్కలు పడేవి. రాళ్లుపడేవి ఇంద్రధనుస్సులు అకాలంలో కనబడేవి వర్షాకాలంలో మండు టెండలు వచ్చేవి, ఎండాకాలంలో పిడుగులు పడేవి,వర్షాలు కురిసేవి చాలా రకాలు అయిన అపశకునాలు కనబడేవి. అపశకునాలు తొలగిపోవటానికి ప్రజలకు మంత్రాలు చెప్పేవాడు. అవి సృష్టించడం, విఫలము చేయడం కూడా చేస్తుండేవాడు గణపతి.

ప్రజలకు కరువు వచ్చింది, గణపతి కష్టాలు తొలగించడానికి మంత్రాలు చెప్పాడు. అక్కడ రాజ్యంలో ప్రజలందరు గణపతిని గురువుగా భావించారు ఒక రోజు రాజ్యంలో ప్రజలందరూ బాధపడుతుంటే దివోదాస్ భార్య లీలావతి ఒకరోజు గణపతిని పిలిచింది రాజ్యంలో కరువు కాటకములు అపశకునాలు చాల వింతలు అన్ని కష్టాలు రాజ్యంలో జరుగుచున్నాయి దీనికి కారణములు ఏమిటి అని గణపతిని అడిగింది. అందుకు గణపతి చెప్పాడట దానికి కారణం దేవతలు. దివోదాస్ భార్య అడిగిందట మేము ఏమి చేసాము దేవతలకు అని అన్నది నేను తరువాత చెపుతాను అమ్మా మీ భర్తకు చెపుతాను అని గణపతి అన్నాడు.

రోజు రోజునకు కాశీలో ఉత్పాతములు పెరిగినవి. కరువు పెరిగింది అందుకు రాజుగారు చాలా దుఃఖముతో వుండి ఆయన భార్యను అడిగాడునీకు



ఒక మంచి పండితుడు తెలుసు కదా నీవు వారిని పిలిపించు అని రాజుగారు అన్నారు భార్యతో. భార్య పిలిపించింది గణపతిని, ఆ గణపతిని చూసి ఓ దుండిభట్టారక గురువుగారు మీరు గణపతి వలె ఉన్నారు అని రాజుగారు అన్నారు. దానికి గణపతి చిరునవ్వు నవ్వాడు. రాజ్యంలో ప్రజలందరికి మంచి విషయములు, మంత్రములు ఉపదేశిస్తున్నావు. మరి మా నగరంలో చాలామంది ప్రజలు బాధపడుతున్నారు, కరువు సంభవిస్తున్నాయి, అన్నములేక అలమటిస్తున్నారు, ఎంతో దరిద్రముతో బాధపడుతున్నారు. ఆహార పదార్థములు కూడా ఎలుకలు తింటున్నాయి. దానికి కారణములు ఏమిటి నీవు తపస్సు సంపన్నుడివి, భూత భవిష్యత్తు వర్తమానములు తెలిసినవాడివి నీవు, త్రికాలజ్ఞానుడివి, నీవు మంత్రశాస్త్రము తెలిసినవాడివి నీవు గొప్ప జ్యోతిష్య పండితుడివి నీకు తెలియని శాస్త్రములేదు. ఈ ఉత్పాతములకు కారణములు ఏమిటి అని రాజుగారు దుండిభట్టారకుడిని అడిగినాడు. ఓ మహారాజా ఈ మహోత్పతా లకు గల కారణం నాకు తెలుసు నా మంత్రబలం వలన తాత్కాలికంగా కొంత రక్షిస్తాను నా మంత్రబలం వల్ల కరువు తీరుస్తా, కాని తాత్కాలికము మాత్రమే కాని ఈ కష్టాలు తొలగాలంటే మీరు ఈ రాజ్యము వదలి వెళ్ళాలి. ఓ మహారాజా మీరు కాశీవిడిచి వెళ్ళాలి, మీరు వెళ్ళితే రాజ్య ప్రజలు సుఖంగా వుంటారు మీ రాజ్యము సుఖంగా ఉండాలంటే మీరు కాశీని వదలాలి ముందు మీరు ప్రాణరక్షణ చేసుకో అని దుంఢిగణపతి చెప్పాడు. నీ రాజ్యము మీరు సుఖంగా వుండాలంటే కాశీని విడచి వెళ్ళాలి మీ జాతకంలో రాజ్యభ్రష్టత ఉన్నది. ఓ మహారాజ ఎంత మంది పండితులను అడిగి తెలుసుకో, ఓ మహారాజా మీకు గొప్ప విషయం చెపుతాను విను మీ రాజ్యంలో మీ ఇంటికి ఒక బ్రాహ్మణ పండితుడు ఉత్తర దేశం నుండి వస్తాడు 18 రోజులలో వస్తారు. ఆయన చెప్పినట్టు విను, మహారాజా మీ ఇంటికి వచ్చేవారు గొప్ప జ్యోతిష్యవేత్త, నీలమేఘశ్యామరూపంలో వుంటాడు, ఆయన గొప్ప మహాను భావుడు ఆయన ఖచ్చితంగా వస్తాడు నేను చెప్పిన జ్యోతిషం ఎప్పుడు విఫలం కాలేదు అని వెడలిపోయాడు. ఈ దుంఢిగణపతి కాశీనగర విషయములను పరమేశ్వరుడికి వివరించాడు. వివరించి నాకు సహాయంగా శ్రీమహావిష్ణువును

పంపండి అని పరమేశ్వరుడిని వేడుకొన్నాడు అప్పుడు పరమేశ్వరుడు విష్ణువుని పిలిపించి దుండి గణపతికి సహాయంగా వెళ్లండి అని చెప్పగానే విష్ణువు ఇలా అన్నాడు, ఓ పరమేశ్వరా మీ మాట కాదంటానా, నీ ఆజ్ఞ నాకు శిరోధార్యము. ఓ మహానుభావా అని సంతోషంగా శ్రీమహాలక్ష్మిని వెంటబెట్టుకొని కాశీకి బయలుదేరాడు శ్రీ మహావిష్ణువు కూడా కాశీ చూడాలని ఆకాంక్షతో బయలుదేరినాడు. ఈ మహావిష్ణువు బ్రాహ్మణరూపం ధరించి దివోదాస్ మహారాజు దగ్గరకి వెళ్లినాడు దివోదాస్ ఆశ్చర్యపోయాడు దుండిభట్టారకుడు చెప్పిన విధంగా 18వ రోజు మధ్యాహ్నాం గొప్ప జ్యోతిషవేత్త వస్తారు సరిగ్గా అదే సమయంలో వచ్చారు అనుకొని, ఆ బ్రాహ్మణోత్తమునితో ఓ పండితుడా నేను రాజ్యమును మోయ లేను రాజ్యంలో అధర్మము పెరిగింది ప్రజలు నామాట వినట్లేదు ఈ రాజ్యభారాన్ని వహించలేను, లోకంలో అదర్మము పెరిగింది ఉత్పాతములు వచ్చాయి నేను రాజ్యాన్ని పరిపాలించలేను ఎప్పుడు అయితే విష్ణువు బ్రాహ్మ ణుని రూపంలో వస్తాడో అప్పుడు రాజుగారు అయిన దివోదాన్ హృదయంలోకి విఘ్నేశ్వరుడు వెళ్లాడు. ఆ బ్రాహ్మణోత్తముడు ఏమిచెపితే అది వినేల ఉండాలని ఆ రాజుగారి హృదయంలోనికి విఘ్నేశ్వరుడు వెళ్ళాడు. సహజంగా రాజుగారి విరక్తి చెందినాడు, ఓ బ్రాహ్మణోత్తమ దుండిభట్టారకుడు చెప్పారు వారు చెప్పినట్లు వినండి 18వరోజు ఒక బ్రాహ్మణోత్తముడు వస్తాడు వారు ఏమి చెపితే మీరు అది పాటించండి. అని మీ గురించి చెప్పాడు దుండిభట్టారకుడు. ఓ బ్రాహ్మణోత్తమా నేను ధర్మంగా పరిపాలించాను నేను ఒక్క పొరపాటు చేశాను నేను. అది ఏమిటి అంటే నేను దేవతలను భూమండలమునుండి వెళ్ళగొట్టాను అదియే నేనుచేసిన పొరపాటు నేను 80వేల సంవత్సరాలపాటు పరిపాలించాను. ఇంతమంది దేవతలను తృణీకరించాను, కాబట్టి నాకు ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. దేవతలు సకల లోకాలకు దిక్కు. నేను ఏమిచేస్తే నాకు మోక్షం కలుగుతంది నేను ఇప్పుడు ఏమి చేయాలి దుండిభట్టారకుడు చెప్పాడు ఒక బ్రాహ్మణుడు వస్తాడు, వారు చెప్పినట్లు వినండి మీకు మోక్షము కలుగుతుంది అని చెప్పినాడు. దుంఢి బట్టారకుడు ఓ రాజా నీ తప్పులు నీవు తెలుసుకున్నావు నీలాంటి ధర్మాత్ముడు కూడా దెబ్బతిన్నావు, పాతాళలోకవాసులు భూలోకములోకి రావాలి భూలోక వాసులు స్వర్గంలోకి



వెళ్లాలి స్వర్గంలో నివాసులు భూలోకంలోకి రావాలి ప్రతి లోకంలో వారు ప్రతి లోకానికి వెళ్లవచ్చు.

ఇవన్నీ మహాపాపాలు సాక్షాత్ కాశీ విశ్వేశ్వరుడుని కూడా పంపించావు. కాశీనుంచి పరమేశ్వరుని పంపించడం మహా పాపము కాశీ శివునికి ప్రీతికరమైనది. దీనికి ఒకటేమార్గం నీవు కాశీని విడిచి పెట్టు, మోక్షమునకు వెళ్ళు. విడిచిపెట్టేముందు నీవు శివలింగ ప్రతిష్టచేయి. నీవు లింగప్రతిష్ట చేస్తే దివోదాసశ్వరలింగముగా పిలవబడుతుంది. గోవును, బంగారం దానము చేయి నీ పెద్ద కొడుకును పట్టాభిషేకం చెయ్యి, ఓరాజా గంగానది తీరమునకు వెళ్లి పరమేశ్వరుడిని ప్రార్థించు నీకు మోక్షమార్గం కలుగుతుంది అని చెప్పాడు ఆ బ్రాహ్మణోత్తముడు.

ఆ గురువుగారు చెప్పినట్లు దివోదాస్ మహారాజు పాటించాడు, దివోదాస్ మహారాజు భక్తికి మెచ్చి శివుడు వారాలు కురిపించాడు, మరియు పరీక్షించాడు, ఒక రోజున దివోదాస్ గంగానదీతీరములో శివుడిని ఆరాధిస్తుండగా నందీశ్వరుడు వచ్చాడు, కైలాసానికి శివుడు రమ్మనమన్నాడు నందీశ్వరుడు రాజుగారికి చెప్పాడు. అప్పుడు నందీశ్వరుడు నా మీద ఎక్కు వెళ్ళదాము అన్నాడు, కాని రాజుగారు దానికి ఒప్పుకోలేదు అది దేవుడైన పరమేశ్వరుడు యొక్క వాహనముపై ఒక మానవుడైన నేను ఎక్కుటయా? నేను ఎక్కకూడదు అని నందీశ్వరుడితో చెప్పాడు. నందీశ్వరుడు కూడా దివోదాస్ భక్తికిమెచ్చుకొని వారిని రెండు చేతులలో పెట్టుకొని కైలాసానికి తీసుకొని వెల్లాడు నందీశ్వరుడు. అక్కడ దివోదాస్ భక్తికి మెచ్చుకొని పరమేశ్వరుడు ప్రమథ గణాలలో ఒకడిగా దివోదాస్ ఉండమని మోక్షాన్ని ఇచ్చాడు పరమేశ్వరుడు. అప్పుడు పార్వతీ పరమేశ్వరులు సమస్త దేవతలు భూలోకములో కాశీకి వచ్చారు. దివోదాస్‌ను పంపించి మళ్ళి ఆ విశ్వేశ్వరుడిని భూమి మీదకు తెప్పించిన ఘనత గణపతిది. ఆ గణపతి భూలోకంలోకి అడుగు పెట్టిన నేల కాశీలో దుంఢి. అందువలన ఆయన ధుండి గణపతి అనిపేరు వచ్చింది. ఈ దుండి గణపతి పార్వతీ పరమేశ్వరుల భూమి మీదకు రప్పించాడు కాబట్టి పార్వతీ పరమేశ్వరులు మెచ్చుకొని ఒక వరాన్ని ఇచ్చారు. నీపేరు పుత్రగణపతి అని ఎవరైతే నిన్ను పుత్రగణపతి రూపంలో అర్చన

చేస్తారో నీ కథను వింటారో వారికి సంతానము కల్గుతుంది అని పార్వతీ పరమేశ్వరులు అన్నారు. ఈ వ్రతము చేయటం వల్ల సంతానము, సంతాన అభివృద్ధి కలుగు తుంది. బ్రహ్మవైవర్త పురాణం, స్కాంద పురణ కాశీ ఖండములో ఈ ధుండి గణపతి గురించి వ్రాయబడినది.

ఇతి పంచమోధ్యాయ స్సమాప్తః

## శ్రీ విఘ్నేశ్వర నమస్కార స్తోత్రమ్

1. జయ విఘ్నేశ్వర నమో నమో జగద్రక్షకా నమోనమో
జయకర శుభకర సర్వపరాత్పర జగదుద్ధారా నమోనమో
2. మూషికవాహన నమోనమో మునిజనవందిత నమోనమో
మాయారాక్షసమదాపహరణా మన్మథారిసుత నమోనమో
జయ విఘ్నేశ్వర నమోనమో జగద్రక్షకా నమోనమో
3. విద్యాదాయక నమోనమో విఘ్నవిదారక నమోనమో
విశ్వసృష్టిలయకారణ శంభో విమలచరిత్రా నమోనమో
జయ విఘ్నేశ్వర నమోనమో జగద్రక్షకా నమోనమో
4. గౌరీప్రియసుత నమోనమో గంగానందన నమోనమో
గంధర్వాద్భుతగాన వినోదా గణపతిదేవా నమోనమో
జయ విఘ్నేశ్వర నమోనమో జగద్రక్షకా నమోనమో
5. నిత్యానందా నమోనమో నిజఫలదాయక నమోనమో
నిర్మల పురవర నిత్య మహోత్సవ రామనాథనుత నమోనమో
జయ విఘ్నేశ్వర నమోనమో జగద్రక్షకా నమోనమో

## మంగళ హారతి

శ్లో॥ శ్రీ గజానన మంగళం సత్ - భోగదాయక మంగళం
నాగభూషిత నీలకంథర - రాగమహితా మంగళమ్ ॥ శ్రీ గజానన

బుద్ధిదాయకమంగళం - శుభసిద్ధి కారణమంగళం ।
బద్ధమోచన పార్వతీసుత - శుద్ధ గణయుత మంగళం॥శ్రీగజానన

పాపశమనా మంగళం భవ-తావ నాశన మంగళం
కోపరహితో పాసనప్రియ రూప సుందర మంగళం ॥శ్రీగజానన



శంభుతనయా మంగళం ముని-కుంభజార్చిత మంగళం
సాంబ శంకర భక్తపాలన-కంబుకంధర మంగళం ॥శ్రీగజానన

పండి తేడిత మంగళం సుర-మండితాలయ మంగళం
భండనాసుర ఖండనాంకిత-చండశూలక మంగళం ॥శ్రీగజానన

మోదకార్చిత మంగళం-సన్మోదదాయక మంగళం
వాదవర్జిత బోధకారక - నాదరూపక మంగళం ॥శ్రీగజానన

## మంత్ర పుష్పమ్

ఓం ధాతాపురస్తాద్యము దాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః
తమేవం విద్వానమృత ఇహ భవతి । నాన్యఃపంథా అయనాయ విద్యతే॥
సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్ ।
విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్ ॥
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్ ।
విశ్వమే వేదం పురుషస్తద్విశ్వముపజీవతి ॥
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ ।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ ॥
నారాయణపరో జ్యోతిరాత్మా నారాయణః పరః॥
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥
నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః ।
యచ్చకించిజ్జగథ్సర్వం దృశ్యతే శ్రూయతే పివా ॥
అన్తర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణ స్థి తః ।
అనన్తమవ్యయం కవిగ్ం సముద్రేన్తం విశ్వశమ్భువమ్ ॥
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్ ।
అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరితిష్ఠతి ॥
జ్వాలమాలాకులంభాతి విశ్వస్యాయతనం మహత్ ।

సన్తతగ్ం శిలాభిస్తు లమ్బత్యాకోశసన్నిభమ్ ॥
తస్యాన్తేసుషిరగ్ం సూక్ష్మం తస్మిన్థ్ సర్వం ప్రతిష్ఠితమ్ ।
తస్యమధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతో ముఖః ॥
సోగ్రభుగ్విభజ న్తిష్ఠన్నాహార మజరః కవిః ।
తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయస్తస్య సన్తతా ॥
సన్తాపయతిస్వం దేహమాపాదతలమస్తగః ।
తస్యమధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః ॥
నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా ।
నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా ॥
తస్యాశ్శిఖాయా మధ్యేపరమాత్మా వ్యవస్థితః ।
సబ్రహ్మా సశివస్సహరి స్సేన్ద్రస్సోక్షరః పరమస్స్వరాట్ ॥
యోపాం పుష్పం వేద పుష్పవాన్ప్రజావా న్పశుమాన్భవతి ।
చన్ద్రమా వా అపాం పుష్పమ్ । పుష్పవావన్ప్రజావాన్పశుమాన్భవతి ।
య ఏవం వేద । యో పామాయతనం వేద । ఆయనతవాన్భవతి ।
అగ్ని ర్వా అపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।
యో గ్నేరాయతనం వేద । ఆయనతవాన్భవతి ।
ఆపోవా అగ్నేరాయతనమ్ । ఆయనతవాన్భవతి । య ఏవం వేద ।
యోపామాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
వాయుర్వాఅపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।
యోవాయోరాయతనం వేద । ఆయతనవాన్భవతి ॥
ఆపోవైవాయోరాయతనం । ఆయతనవాన్భవతి ।
య ఏవం వేద । యోపా మాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
అసౌవైతపన్నపామాయతనం । ఆయతనవాన్భవతి ।
యో ముష్యతపత ఆయనతం వేద । ఆయతనవాన్భవతి ।



ఆపోవా అముష్య తపత ఆయతనమ్ ॥ ఆయతనవాన్భవతి ।
య ఏవం వేద । యోపామాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
చన్ద్రమావా అపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।
యశ్చన్ద్రమస ఆయతనం వేద । ఆయతనవాన్భవతి ।
ఆపోవై చన్ద్రమస ఆయతనమ్ ।ఆయతనవాన్భవతి ।
య ఏవం వేద । యోపామాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
నక్షత్రాణి వా అపామాయతనమ్ ' ఆయతనవాన్భవతి ।
యో నక్షత్రామాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
ఆపోవై నక్షత్రాణా మాయతనం । ఆయతనవాన్భవతి ।
య ఏవం వేద ।యోపామాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
పర్జన్యో వా అపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।
యః పర్జన్యస్యాయతనం వేద । ఆయతనవాన్భవతి ।
ఆపో వైపర్జన్యస్యాయతనం ॥
ఆయతనవాన్భవతి । య ఏవం వేద । యోపామాయ తనం వేద ।
ఆయతన వాన్భవతి । సంవత్సరోవా అపామాయతనమ్ ।
ఆయతనవాన్భవతి । యస్సంవత్స రస్యాయతనం వేద ।
ఆయతనవాన్భవతి । ఆపోవై సంవత్సరస్యాయతనమ్ ।
ఆయతనవాన్భవతి । య ఏవం వేద ।
యోప్సునావం ప్రతిష్ఠితాం వేద । ప్రత్యేవతిష్ఠతి ।
కిం తద్విష్ణోర్బల మాహుః । కాదీప్తిః కింపరాయణం ।
ఏకోయద్ధారయద్దేవః రేజతీ రోదసీ ఉభే । వాతాద్విష్ణోర్బల మా హుః
అక్షరాద్దీప్తి రుచ్యతే । త్రిపదాద్ధారయద్దేవః । యద్విష్ణోరేక ముత్తమం ।
అతనుష్యప్రత నుష్య । ఉద్దమాధమ సంధమ । ఆదిత్యే చంద్ర వర్ణానాం।
గర్భమాధేమి యః పుమాన్ । ఇత స్సిక్తగ్ం సూర్యగతమ్ ।

చంద్రమసేరసంకృధి । వారాదం జనయాగ్రేగ్నిం । య ఏకోరుద్ర ఉచ్యతే ।
(అష్టాచక్రా నవద్వారా । దేవానాం పూరయోధ్యా ।
తస్యాగ్ం హిరణ్మయః కోశః । స్వర్గలోకో జ్యోతిషావృతః ।
యోవైతాం బ్రహ్మణోవేద । అమృతేనావృతాం పురీం ।
తస్మై బ్రహ్మచ బ్రహ్మాచ । ఆయుః కీర్తిం ప్రజాందదుః ।)
పురుషస్య విద్మ సహస్రాక్షస్య మహాదేవస్య ధీమహి ।
తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి ।
తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥
తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి ।
తన్నో దన్తిః ప్రచోదయాత్ ॥
తత్పురుషాయ విద్మహే చక్రతుణ్డాయ ధీమహి ।
తన్నో నన్దిః ప్రచోదయాత్ ॥
తత్పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి ।
తన్నోషణ్ముఖః ప్రచోదయాత్ ॥
తత్పురుషాయ విద్మహే సువర్ణ పక్షాయ ధీమహి ।
తన్నో గరుడః ప్రచోదయాత్ ॥
వేదాత్మనాయ విద్మహే హిరణ్యగర్భాయ ధీమహి ।
తన్నో బ్రహ్మ ప్రచోదయాత్ ॥
నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి ।
తన్నో విష్ణు ప్రచోదయాత్ ॥
వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణదగ్ంష్ట్రాయ ధీమహి ।
తన్నోనారసింహః ప్రచోదయాత్ ॥
భాస్కరాయ విద్మహే మహద్ద్యుతికరాయ ధీమహి ।



తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥
వైశ్వనరాయ విద్మహే లాలీలాయ ధీమహి ।
తన్నో అగ్నిః ప్రచోదయాత్ ॥
కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి ।
తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥
సహస్రపరమా దేవీశతమూలా శతాఙ్కురా ।
సర్వగ్ం హరతుమేపాపం దూర్వాదుస్వప్న నాశనీ ।
కాణ్డాత్కాణ్డాత్ప్రరోహన్తీ పరుషః పరుషః పరి ॥
ఏవానో దూర్వే ప్రతనుసహ స్రేణశతేనచ ।
యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి ।
తస్యాస్తే దేవీష్టకేవిధేమ హవిషావయమ్ ।
అశ్వక్రాన్తే రథక్రాన్తే విష్ణుక్రాన్తే వసున్ధరా ।
శిరసాధారయిష్యామి రక్షస్వ మాం పదే పదే ।
భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ ।

రాజాధిరాజాయా ప్రసహ్య సాహినే । నమోవయం వైశ్రవణాయ కుర్మహే। సమేకామాన్ కామ కామాయ మహ్యం । కామేశ్వరో వైశ్రవణో దదాతు । కుబేరాయ వైశ్రవణాయ । మహారాజాయ నమః । ఓం తద్బ్రహ్మ । ఓం తద్వాయుః । ఓం తదాత్మా । ఓం తత్సత్యం । ఓం తథ్సర్వం । ఓం తత్పురోర్నమః । అంతశ్చరతి భూతేషు గుహాయం విశ్వమూర్తిషు । త్వం యజ్ఞస్త్వం వషట్కార స్తమింద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మాత్వం ప్రజాపతిః। త్వంతదాప ఆపోజ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం ।

పుత్ర గణపతి వ్రతము స్సమాప్తః

raghavasharma.g@gmail.com